# మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలు


పరిటాల సునీతకు బొకెను అందిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, మే 28 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా టిఎన్‌టియుసి ఉపాధ్య క్షులు ముంటిమడుగు హర్ష ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమానికి రాజమహేంద్ర వరంకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పరిటాల సునీత జన్మదినం కావడంతో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కూచిరాము, కూచిమల్లి, ఈడిగ భాస్కరగౌడ్, గణేష్, హర్ష తదితరులు ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవం, పరిటాల సునీత జన్మదినం ఒకే రోజు రావడం హర్షనీయం అన్నారు.

# ఘనంగా శత జయంతి వేడుకలు


కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**రామగిరి, మే 28 ప్రభాతవార్త :** మండల తెలుగు దేశం పార్టీ కార్యా లయంలో శతజ యంతి, పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా కీ.శే.స్వర్గీయ రామారావుకి, పరిటాల రవీంద్రకి, చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. అనంతరం మాజీ మంత్రి పరిటాల సునీతజన్మదినం సందర్భంగా మండల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు మైనార్టీ అధ్యక్షులు దాదా పీరా గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌నాయుడు, మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్ నాయకులు, చంద్రమోహన్ గుర్రం శీన అరవింద్, గంగిరెడ్డిపై నాగరాజు గెద్ది హక్కులప్ప, ఎద్దుల ముత్యాలు శేఖర్, నరహరి, మారన్న, సాగర్ యాదవ్, తాళాల నారాయణ, మునిరత్నం, సూరి కార్యకర్తలు, పరిటాల అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల సునీత పుట్టిన రోజు సందర్భంగా చీరల పంపిణీ


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిమర్రి, మే 28 ప్రభాతవార్త :** పరిటాల సునీత పుట్టినరోజు సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసి పరిటాల సునీత కలకాలం ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని కోరారు.

**ఘనంగా ఎన్టీఆర్ జయంతి :** నందమూరి తారకరామారావు జయం తిని పురస్కరించుకుని తాడిమర్రిలో ఆయన అభిమానులు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా స్తూపం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి టెంకాయకొట్టి జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భం గా మిఠాయిలు పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీకి రానున్న కొద్దిరోజుల్లో పూర్వ వైభవం వస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ ఏకపాదంపల్లి కూచిరాము, మాజీ ఎంపిపి కొనెదల రాజశేఖర్, రామానాయుడు, మల్లికార్జున, కోనెదెల సాయి, రామానాయుడు, విశ్వనాథ్, ధనుంజయ్‌నాయుడు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి విత్తనకాయలు పంపిణి

**బత్తలపల్లి, మే 28 ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజనులు రైతులు పంటలు సాగుచేసుకునేందురు ప్రభుత్వం సోమవారం నుండి విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తోందని ఏఓ ఓబిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపిన వివరాల మేరకు వేరుశనగ విత్తనం కోసం ఆర్బీకేలలో రైతులు నమోదు చేసుకున్నారన్నారు. వారందరికి సోమవారం నుండి ఆయా ఆర్బీకేలలో విత్తన కాయలను అందిస్తామన్నారు. విత్తనకాయల కోసం నమోదు చేసుకున్న వారు ఆర్బీకేలకు వచ్చి విత్తనకాయలు పొందాలన్నారు.

# వాహన కాలుష్యాన్ని నివారిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం

## కదిరి రవాణా శాఖ ఎంవిఐ ఎంవి ప్రసాదు


వాహనారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న రవాణాశాఖ అధికారి

**బత్తలపల్లి, మే 28 ప్రభాతవార్త :** కాలుష్య కోరల నుండి పర్యావర ణాన్ని కాపాడేందు కు ప్రతి ఒక్కరం పాటుపడదామని కదిరి రవాణా శాఖ ఎంవిఐ ఎంవి ప్రసా దు వాహనధారు లకు సూచించారు. ఆదివారం మండలకేంద్రంలో వాహనధారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు, రోజుకు కాలుష్యం కోరలు చాస్తోందన్నారు. పర్యావరణానికి హానీకారకంగా తయారవుతున్న కాలుష్యం వలన మనుషులకు అనేక రోగాలు వస్తున్నా యన్నారు. కాలుష్యం వలన చిన్న వయస్సు కే జీవితం చాలించాల్సి వస్తోంద న్నారు. కాలంచెల్లిన వాహనాలతో మరింత ఎక్కువగా వాతావరణం కాలుష్య మవుతోందన్నారు. వాహనధారులు తమ వాహనాలను ఎప్పటికప్పుడు కాలుష్య నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కండిషన్‌లో లేని వాహనాలను వాడవద్దన్నారు. అనంతరం వాహనదారులతో కాలుష్య నివారణకు పాటుపడతాం అని ప్రతిజ్ఞ చేయించారు.

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

**అగళి, మే 28 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను మండల కేంద్రంలో తేదేపా నాయకు లు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడతూ.. ఎన్టీఆర్ యుగ పురుషుడని, వెనుకబడిన వర్గాల వారికి ఆర్థికంగా, సామాజి కంగా రాజకీయంగా సేవలు అందించారని, 2 కే కిలో బియ్యం, 50 రూపా యలకు హార్స్ పవర్ కరెంట్, మండల వ్యవస్థ, సింగిల్ విండో వ్యవస్థ, మండలానికి ఒక పిహెచ్‌సి, పోలీస్ స్టేషన్ లాంటివి ఏర్పాటు చేసి ప్రజలకు పాలనను దగ్గర చేశారని, ఎన్టీఆర్ జిందాబాద్, ఎన్టీఆర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమార స్వామి, మాజీ సింగిల్ విండో అద్యక్షులు శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకు మార్, మాజీ ఎంపిపి నరసింహయ్య, బసవరాజు, కరియన్న, నందీష్, రంగ, శివన్న, రంగప్ప, నంజప్ప, షౌకతలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## టిడిపి, బిజేపి ఆధ్వర్యంలో వేడుకలు


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టిడిపి నాయకులు

**బత్తలపల్లి, మే 28 ప్రభాతవార్త :** తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు మండలంలో టిడిపి. బిజేపి నాయకులు పోటాపోటీగా నిర్వహించా రు. ఆదివారం తొలుత మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తలపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళుల్పించి, కేక్ కట్‌చేశారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమా నులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వెసి కేక్ కట్ చేసి ఎన్టీఆర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడు తూ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగదేశం పార్టీని స్థాపించి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశాడన్నారు. రాజకీయంగా బడుగు, బలహీన వర్గాలతోపాటు యువతకు ప్రాధాన్యతఇచ్చారన్నారు. ఎన్టీఆర్ యుగపురు షుడు, చరిత్రకారుడు, కారణజన్మదని, చలనచిత్ర వినిలాకాశంలో వెలసిన ఒక ధృవతారఅన్నారు. ఎన్టీత్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ అంకితం కావలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు చల్లాశ్రీనివాసులు, జక్కం పూటి నాగభూషణ, సురేంద్రనాయుడు, చిదంబరరెడ్డి, బోయ శ్రీనివా సులు, తదితరులు పాల్గొన్నారు. గోనుగుంట్ల సూర్యనారా యణ అభిమాను లు వీరనారప్ప, బోయపాటి ఈశ్వరయ్య, లక్ష్మినారాయణ, రామ్మోహన్, ఓబుళనాయుడు, మంజు, చల్లా రాము, రామలింగం, గణేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్‌కు నివాళులర్పించి కేక్ కట్ చేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు

**ఆర్డీటి వద్ద అన్నధానం:** ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని తెలుగుయువత నాయకులు జొన్నలగడ్డ రంగానాయుడు, తాళ్ళూరి సతీష్, తరిగోపుల చౌదరి, ముల్లగూరు సతీష్‌ల ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో పాటు వాఇ బంధువులకు అన్నధానం చేశారు.

# మహానాడులో పాల్గొన్న తెదేపా నాయకులు

**పుట్టపర్తిరూరల్, మే 28, ప్రభాతవార్త :** ఈ నెల 27, 28వ తేదీలలో జరిగిన మహనాడు కార్యక్రమంలో పుట్టపర్తికి చెందిన తెదేపా నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు సీనియర్ తెదేపా నాయకులు పాముదుర్తి సంగా సుధాకర్ తన అనుచరులతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలియజేశారు. తెదులుగేదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడులను, తెదేపా అగ్రనాయకులను కలుసుకొని పుట్టపర్తి రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు ఆయన తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును స్థానికంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకొని విజయకేతనం ఎగురవేస్తామని, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని వారికి తెలియజేయడం జరిగిందన్నారు.

# వ్యక్తిని కాపాడిన పోలీసులకు అభినందనలు


కానిస్టేబుళ్ళను అభినందిస్తున్న ఎస్ఐ లింగన్న

**కొత్తచెరువు, మే 28, ప్రభాతవార్త :** ఇటీవల రైల్వే ట్రాక్‌పై పడుకొని ఆత్మహత్య యత్నం చేసిన కొత్తచెరువుకు చెందిన రామాంజినేయులు అనే వ్యక్తిని సమాచారం అందుకున్న వెంటనే స్పందించి వెళ్ళి కాపాడిన పోలీసులను సిఐ జయనాయక్ ఆదేశాలమేరకు ఎస్ఐ లింగన్నలు ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు. సమాచారం అందించిన వెంటనే రైల్వే అధికారులకు సమాచారం అందించి కొద్దిసేపు ట్రాన్‌ను ఆపడంతో పాటు బసంపల్లి నుండి కొత్తచెరువు వరకు రైల్వే ట్రాక్‌పై రామాంజినేయులును గాలించి అప్పకప్పుడు అదుపులోకి తీసుకొని కాపాడడం పట్ల కానిస్టేబుళ్ళు హనుమంతు, పి.అబ్దుల్ హమీద్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

# వర్షిణి కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన నాయకులు


వర్షిణి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జనసేన నాయకులు

**కొత్తచెరువు, మే 28, ప్రభాతవార్త :** ఇటీవల అనంతపు రంలో ఆత్మహత్య చేసుకున్న బిఎస్‌సి నర్సింగ్ విద్యార్థిని వర్షిణి తండ్రి నరసిం హామూర్తి, కుటుంబ సభ్యులను కొత్తచెరువు మండల జనసేన నాయకులు ఆదివారం పరామర్శించారు. ఆ పార్టీ నాయకులు పూల శివప్రసాద్, రాజు తదితరులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతికి దారి తీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇటీవల తమ కుమార్తెకు పోస్టల్‌లో ఉద్యోగం వచ్చిందని, టి.సి. తీసుకునేందుకు కళాశాలకు వెళ్ళిన తమ కుమార్తెను సిబ్బంది హేళన చేసి మాట్లాడడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు ఒడిగట్టినట్లు తెలియజేశారు. దీంతో సదరు కళాశాల యాజమాన్యంపై, ఆమె మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి


ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద శతజయంతి కేక్‌ను కట్ చేస్తున్న తెదేపా నాయకులు

**కొత్తచెరువు, మే 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులో ప్రముఖ నటుడు, మాజీముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టిఆర్ శతజయంతిని తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నాలుగురోడ్ల కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహంను శోభాయమానంగా అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. అనరతం శతజయంతికేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు తినిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కమ్మపాళ్యంలోని కొత్తచెరువమ్మ దేవాలయం వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద అభిమానులు, కార్యకర్తలు చిన్నారులతో కలసి శతజయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, దారపనేని ఉపేంద్ర, మాజీ ఎంపిపి వాణిశ్రీనివాస్, కిలారి శ్రీనాథ్, కిషోర్, అవినాష్, శ్రీహరి, మహిళా నాయకులు మాధవి, రాధమ్మ, నామణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, నర్సుల నిర్లక్ష్యంపై రోగుల బంధువుల ఆందోళన

## -ఆసుపత్రి ముందు రోడ్డుపై బైటాయించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్-ఆందోళనకారులను పక్కకు లాగేసిన పోలీసులు, వినతిపత్రం అందజేత


ఆందోళన చేస్తున్న వారిని లాగేస్తున్న పోలీసులు

**ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త :** ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, నర్సులు, సిబ్బంది రోగులపట్ల నిర్లక్ష్యంగా, అమ ర్యాదగా వ్యవహరి స్తూ సరైన వైద్యం అందించ డంలేదని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉదయం పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోగుల కుటుంబ సభ్యులు, బంధువులు స్థానిక ఆసుపత్రి ముందు ప్రధాన రహదారిపై బైటా యించి ఆందోళన నిర్వహిం చారు.


ఆసుపత్రిలో వైద్యులకు వినతిపత్రం అందిస్తున్న ఆందోళనకారులు

ఈ సందర్భంగా పట్టణానికి రోగి తండ్రి దివాకర్ మాట్లాడుతూ తన 23 సంవత్సరాల కొడుకు మధుకు ఉన్నఫలంగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో శనివారం రాత్రి ఒంటి గంట సమయంలో ప్రభుత్వా సుపత్రికి పిలుచుకొని వెళ్లామని అయితే విధుల్లోవున్న డాక్టర్, నర్సులు అతన్ని కనీసం పరీక్షించకుండా సమస్య ఏమని మాత్రం తెలుసుకొని సెలైన్ ఎక్కించి అనంతపురంకు పిలుచుకొని పోండని అంబులెన్స్‌కు ఫోన్ చేయం దని చెప్పారన్నారు. పరీక్షించించి తగిన చికిత్స అందించమంటే అతనికి ఏమైనా మీకు సంబంధంలేదని పూర్తీ బాధ్యత మాదేనని సంతకంచేస్తే చికిత్స చేస్తామని కఠినంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే మాత్రమే ఇక్కడ ఇంత పెద్ద ఆసుపత్రి, ఇంతమంది డాక్టర్లు, సిబ్బంది ఉన్నారని అత్యవసర పరిస్థితుల్లో రోగులు, క్షతగాత్రులు ఆసుపత్రికి వస్తే సరైన చికిత్స అందించకుండా రెఫర్ చేస్తున్నారని దీంతో అనేకమంది అంబు లెన్సుల్లో తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని రమేష్‌బాబు, తదితరులు వాపోయారు. వేలకువేలు జీతాలు తీసుకొంటూ ప్రజల నాడిపట్టి కూడా పరీక్షించని వైద్యులు ఎంతమంది ఉండి ఎలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రోడ్డుపై ఆందోళన కొనసాగుతున్న క్రమంలో అక్కడికి వచ్చిన పోలీసులు ఆందోళనకారులను సర్దిచెప్పి ఆందోళన విరమింపజేయగా వారు ఆసుపత్రికి వెళ్లి అక్కడి అధికారులకు రాతమూలకంగా పిర్యాదు చేశారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు


ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, మే 28 ప్రభాతవార్త :** టిడిపి పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు శతజయంతి వేడుకలను ఆదివారం టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్రో సత్రం వద్ద వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీనవర్గాలకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీకాంతద్‌చౌదరి, మాజీ సాగునీటిసంఘం అధ్యక్షులు కేశవనాయుడు, మాజీ కౌన్సిలర్ సుంకన్నయాదవ్, బేడల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విత్తన పంపిణీ

**గుత్తి, మే 28 ప్రభాతవార్త :** గుత్తి మండల రైతుల సౌకర్యార్థం రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టనున్నట్లు మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా వన్నెదొడ్డి గ్రామ రైతుభరోసా కేంద్రంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. 40 శాతం రాయితీతో అందచేసే వేరుశనగ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తెలుగుదేశం పార్టీ నాయకుడు మృతికి నివాళులు


మృతి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సుబ్బు

**అగళి, మే 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐ.తొనసనపల్లి గ్రామానికి చెందిన సుబ్బు(40) తెలుగు దేశం నాయకుడు. ఉన్నఫలంగా మృతి చెందాడు. మృతికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సుబ్బుకు తెల్లవారుజామున విపరీతమైన తలనొప్పి, జ్వరం రావడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం శిర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు చేయించినా ఫలితం చెందక మృతిచెందాడు. సుబ్బు మృతి వల్ల తెలుగుదేశం పార్టీకి తీరని లోటని నాయకులు అన్నారు. కన్వీనర్ కుమారస్వామి, జడ్పిటి ఉమేష్, మాజీ ఎంపిపి నరసింహయ్య, క్లస్టర్ కోఆర్డినేటర్ శివకుమార్, నందీన్ తదితరులు సుబ్బు బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శత జయంతి వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బు ఆత్మకు శాంతి కలగాలని మౌనంపాటించారు.

# కడుపు నొప్పి తాళలేక వ్యక్తి చెరువులో పడి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న హనుమంతు


ఆత్మహత్య చేసుకున్న హనుమంతు (ఫైల్‌ఫోటో)

**అగళి, మే 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళికి చెందిన మెకానిక్ హనుమం తు(32) కుడుపు నొప్పి తాళలేక, దీంతోపాటు క్యాన్స ర్ వ్యాధి ముదర డంతో తెల్లవారు జాము ద్విచక్ర వాహనంలో అగళి చెరువులోకి వెళ్లిపడి మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ లావణ్య, ఏఎస్ఐ శ్రీరాములు, జమేదార్ సూర్యప్రకాష్, కానిస్టేబుళ్ల రాజు, శివన్న తదితరులు వెళ్లారు. గ్రామస్తులు అప్పటికే గుమిగూడారు. చెరువులో పడి మృతి చెందిన హనుమంతు శవం తేలడంతో ఆ శవాన్ని బయటికి తీసి ఎస్ఐ లావణ్య శవ పరీక్ష నిమిత్తం మడకశిర ఆసుపత్రికి తరలించారు. హనుమంతు మెకానిక్ పని చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. అతని శరీర బరువు ఎక్కువగా ఉండడం, దీనికి తోడు క్యాన్సర్ వ్యాధి ముదరడం, కడుపు నిప్పి తాళలేక చెరువులోపడి ఆత్మహత్య చేసుకోవడంతో హనుమంతు శవాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎప్పుడు స్నేహితులతో అన్యోన్యంగా ఉండే హనుమంతు ఉన్నఫలంగా ఇలా మృతిచెందడం బాధాకరమన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం జూన్ 3కు వాయిదా

## -మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.చంద్రమౌళి

**ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త :** ఈనెల 31వ తేదీన నిర్వహించిన తలపెట్టిన ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశాన్ని కొన్ని అనివార్య కారణాలవల్ల జూన్3వ తేదీకు వాయిదా వేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.చంద్రమౌళి ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. 31న జరుగాల్సి న సమావేశాన్ని రద్దు చేయాలని సభ్యులు కోరినందున ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఎంపీడీఓ వివరించారు. సమావేశం తేదీ మార్పును అందరూ గమనించి 3న జరిగే సమావేశానికి హాజరుకావాలని కోరారు.

# నర్సరీలోకి దూసుకెళ్లి ఆటోను ఢీకొన్న పాల వ్యాన్

## -బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన వ్యాన్


బూదగవి గ్రామంవద్ద నర్సరీలోకి దూసుకెళ్లి ఆటోను ఢీకొన్న పాల వ్యాన్ దృశ్యం

**ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బూదగవి గ్రామంవద్ద నిర్మాణంలోవున్న నర్సరీలోకి పాల వ్యాన్ ఒకటి వేగంగా వచ్చి దూసుకెళ్లగా త్రుటిలో ఘోర ప్రమాదం తప్పింది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో కర్నాటక రాష్ట్ర బళ్లారి నుండి అనంతపురంవైపుకు వెళుతున్న పాల వ్యాన్ (నంబర్ ఏపీ 04 టి 4473) ఒకటి అదుపు తప్పి అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల బెస్త వెంకటేష్ అనే వ్యక్తి నూతనంగా ఏర్పాటు చేసుకొంటున్న నర్సరీలోకి అమాంతం దూసుకెళ్లిపోయి అక్కడ కూలీలను తరలించడానికి నిలిపి ఉంచిన ఆటో (ఏపీ04 వై 5075)ను ఢీకొట్టింది. ఆ సమయంలో నర్సరీవద్ద కూలీలు ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఉన్నఫలంగా వ్యాన్‌కు బ్రేక్ పడలేదని దీంతోనే అదుపుతప్పిందని దాని డ్రైవర్ సూరి చెబుతున్నాడు. వ్యాన్ దూసుకెళ్లిన కారణంగా నర్సరీ నిర్మాణానికి వినియోగించిన పోల్లు, మెష్ ఇతరత్రా సామాగ్రికి నష్టం జరిగిందని నర్సరీ యజమాని వెంకటేష్ వాపోయాడు. ఘటనపై పోలీసులు ఆరా తీశారు.

# పట్టణంలో రెండిళ్లలో చోరీ..!

**ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త :** పట్టణంలోని ఇందిరానగర్ 9వ లైన్‌లో శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత దాదాపు 2 గంటల ప్రాంతంలో (తెల్లవారితే ఆదివారం) రెండిళ్లలో దొంగలు చోరీకు పాల్పడ్డారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్‌గా చేసుకొని చోరీలకు పాల్పడినట్లు తెలుస్తుండగా రెండిళ్లలో కలిపి దాదాపు 14 లక్షల రూపాయలు విలువచేసే 23 తులాల బంగారు ఆభరణాలు, దాదాపు 35వేల రూపాయలు విలువచేసే అరకిలో వెండి ఆభరణాలు, లక్ష రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. కార్పెంటర్ బోయ దయానంద అనే వ్యక్తి కుటుంబం దైవ దర్శనం నిమిత్తం ఇంటికి తాళంవేసి తిరుపతికి వెళ్లగా ఆయన ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్లిన దొంగలు బీరువాలో భద్రపర్చిన 3 తులాల బంగారు ఆభరణాలను ఆపహరించారు. అతని ఇంటికో మరో మూడిళ్ల పక్కనగల ఎలక్ట్రీషియన్ నజీర్ ఇంటి తాళాలు బట్టలు కొట్టి లోపలికెళ్లిన దొంగలు బీరువా తెరిచి అందులోకి 20 తులాల బంగారు ఆభరణాలు, అరకేజీ వెండి వస్తువులతోపాటు లక్ష రూపాయల వరకు నగదును ఎత్తుకెళ్లారు. అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో నలుగురు కొత్త వ్యక్తులు కాలనీలో అనుమానాస్పదంగా సంచరించినట్లు అక్కడి ఒక ఇంటికి ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. తెల్లవారిన తరువాత చోరీ జరిగినట్లు బయటపడగా సమాచారం అందుకున్న యుపీఎస్ సీఐ వి.హరినాథ్ సిబ్బందితో కలిసి చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా కాలనీలో సంచరించిన ఆ నలుగురు అనుమానితుల గూర్చి విచారణ చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకిదిగి చోరీ జరిగిన ఇళ్లల్లో దొంగల వేలిముద్రలు, ఇతరత్రా ఆధారాలను సేకరించింది. కాగా ఒకే రోజు ఒకే కాలనీలో పక్కపక్కన ఇళ్లలో చోరీ జరుగడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.


ఇళ్లల్లోని బీరువాలు తెరిచి వెండి, బంగారు ఎత్తుకెళుతూ దుస్తులు, సామాగ్రిని చిందరవందరగా చేసి వదిలేసిన దృశ్యాలు



సీసీ టీవీ ఫుటేజీలో నలుగురు అనుమానిత వ్యక్తుల దృశ్యం

# మన్‌కీ బాత్‌లో పాల్గొన్న బిజేపి చంద్రశేఖర్


మన్‌కీ బాత్‌లో పాల్గొన్న బిజేపి నాయకులు

**మడకశిర మే 28 ప్రభాతవార్త;** ప్రధానమంత్రి మన్‌కీ బాత్ 101 వ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు పాల్గొన్నారు. ఆదివారం పట్టణంలోని బిజేపి కార్యాలయంలో 178, 179 బూతులకు సంబంధించిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో బిజేపి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగం లో భాగంగా కాశీ తెలుగు సమ్మేళనం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ మరియ యువ సమ్మేళనం కార్యక్రమంలో అరుణ్‌చల్ ప్రదేశ్ వాసి గ్యామర్ సుక్షన్ అనే వ్యక్తితో సంభాషించిన విధానం బీహార్ కు చెందిన ససారం గ్రామ యువతి విశాఖ సింగల్ గారితో తమిళనాడు రాష్ట్ర గొప్ప ఆహార అలవాటు ఉన్న రాష్ట్రము అని ముచ్చటించారు. అలాగే దగ్గరలో ఇస్రోలో జరిగే ప్రయోగాలు అడిగి తెలుసుకొన్నారు. తెలుగులో 300 సినిమాలకు పైగా నటించిన ఎన్టీఆర్ జయంతిని గురించి మోడీ ఆత్మీయతతో తెలియజేశారు. కబీర్ దాస్ గురించి కూడా మాట్లాడారని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కెఆర్‌వి.గుప్తా, మెళవాయి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు భానుదాస్, నారాయణప్ప, పెన్నప్ప, శ్రీధర్‌రెడ్డి, మల్లికార్జున, ప్రభుకుమార్, వికల్ప చలపతి పాల్గొన్నారు.

# గుట్టహాళ్లిలో ఇల్లు దగ్ధం


బాధితులకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్

**పావగడ, మే 28 ప్రభాతవార్త :** పట్టణంలోని 6వ వార్డు గుట్టహాళ్లిలో శనివారం సాయం కాలం 7 గంటల ప్రాంతంలో మహేశ్వరి అనే మహిళ ఇంటిలో ఆకస్మికంగా మంటలు రేగి ఇంటిలోని వంట సామాగ్రి, బట్టలు, ఆహార ధాన్యాలు, టీవీ తదితర వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో దాదాపు లక్ష రూపా యల వరకు నష్టం వాటిల్లినట్లు బాధి తులు తెలిపారు. వివరాల మేరకు శని వారం సాయంకాలం దేవుని ఫోటోలు దగ్గర దీపం పెట్టి అగరబత్తిలు వెలిగించి బయటికి వచ్చారని అగరబత్తీల నుంచి రాలిన నిప్పురవ్వలతో పరుపులు బట్టలు అంటుకుని మంటలు చెలరేగాయన్నారు. చుట్టుపక్కల వాళ్ల మంటలను ఆర్పివేసినట్లు తెలిపారు. అప్పటికే ఇంటిలోని సామాన్లు పూర్తి కాలిపోయినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి వారికి వంట సామాగ్రి, ఆహార ధాన్యాలు, బట్టలు తదితర వస్తువులు తీసుకునేందుకు ఆర్థిక సాయాన్ని అందించారు. అంతేకాక బాధితురాలు మహేశ్వరి కూతురికి విద్యాభ్యాసానికి కూడా ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

